


బుధవారం 22 అక్టోబర్ 2025 పేజీలు : 10



# పుల్గర్ చర్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించండి.

మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామ పరిధిలోని1,2 సర్వే నెంబర్లు ఇతర వివిధ సర్వే నెంబర్లలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను రక్షించాలని గ్రామంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని వీపనగండ్ల తాసిల్దార్ వరలక్ష్మి కి పుల్గర్ చర్ల గ్రామంలోని ప్రజలు వినతి పత్రం అందజేశారు.గ్రామంలోని కొన్ని వర్గాలకు చెందినటువంటి వారు మాత్రమే ప్రభుత్వ భూములను తమ వారసత్వ హక్కుగా భావిస్తూ అనుభవిస్తున్నారు. అల్ప సంఖ్యాక వర్గాల వారు ఎక్కడో ఒకచోట కొద్దిగా ప్రభుత్వ భూమిని అనుభవిస్తుంటే రాజకీయ పలుకుబడితో ప్రభుత్వ అధికారులను తమ ఆధీనంలోకి తెచ్చుకుని అల్ప సంఖ్యాక వర్గాల వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ భయపెట్టడం జరుగుతుందని వారు అన్నారు

# విధినిర్వహణలో పోలీసులు త్యాగం స్ఫూర్తిదాయకం



:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

శాంతియుత సమాజం,పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల

త్యాగాలు చిరస్మరణీయం:జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్

అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి



# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

శాంతి భద్రతల కోసం పోలీసులు అహర్నిశలు కృషి

విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు

పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది

ఘనంగా పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం

సంస్మరణ దినోత్సవంలో జిల్లా ఎస్పీ, కలెక్టర్



# విధినిర్వహణలో పోలీసులు త్యాగం స్ఫూర్తిదాయకం

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.
శాంతియుత సమాజం,పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం
విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల
త్యాగాలు చిరస్మరణీయం:జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్
అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్ 21:విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు.పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం 24 గంటలు పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే రియాక్ట్ అయి కంట్రోల్ చేయడం జరుగుతుందని చెప్పారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు. అమరులైన పోలీసులకు, వారి కుటుంబాలకు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.అమరులైన పోలీసులకు ప్రత్యేకంగా ఈరోజు నివాళులర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈరోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దుల్లో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించడం జరిగింది అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా ప్రభుత్వం పాటిస్తోంది చెప్పారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శన. ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం, అభివృద్ధి. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవాభావంతో పని చేస్తుంది. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు. అమర వీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ జాతీయ ఐక్యత దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల్లో 191 మంది పోలీసులు అమరులయ్యారు.నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో వీర మరణం పొందారు వారి కుటుంబ సభ్యులకు పోలీసు అండగా ఉంటారని తెలిపారు. పోలీస్ ల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. అనంతరం జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ వారికి నివాళులర్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

# కాటమయ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మంత్రులను టిపిసిసి అధ్యక్షుడిని ఆహ్వానించిన ఎమ్మెల్యే యెన్నం



మహబూబ్ నగర్ అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య) సురమాంబ శిల విగ్రహ స్థిర ప్రతిష్ట, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మల గౌడ కుల దేవతల విగ్రహ ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవం ఈ నెల 24 వ తేదిన మహబూబ్ నగర్ నగరంలోని దేవుని గుట్ట పైన జరుగును. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, క్రీడలు, పశుసంవర్థక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని వారి నివాసం లో మంగళ వారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, కుమార్ గౌడ్లు మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య) సురమాంబ శిలా విగ్రహ స్థిర ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవానికి హాజరవుతామని వారు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ఇతర ముఖ్య నాయకులను కూడా ఆహ్వానించారు.ల

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రానికి చెందిన వడ్డె లింగమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందడంతో బిఆర్ఎస్ మండల నాయకుడు ముంత మల్లయ్యయాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి పూల మాలవేసి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముంత శివ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడాకారులుగా రాణించాలి ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్




ధన్వాడ అక్టోబర్ 21(ప్రజా జ్యోతి) ధన్వాడ మండలం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం 69 వ ఎస్ జి ఫ్ అండర్ 19 బాలబాలికల రెజ్లింగ్ జట్ల ఎంపిక కార్యక్రమం జరిగింది ఇందులో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడ కు చెందిన చరణ్ కుమార్ (8 వ తరగతి) నెల 21 నుంచి 23 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి మహబూబ్ నగర్ తరపున ఎంపిక అవ్వడం జరిగింది తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి కి ఎంపికవ్వడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్ గారు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ చరణ్ ను అభినందించి సన్మానించడం జరిగింది రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనిపించి జాతీయస్థాయి కి వెళ్లాలని తెలిపారు విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని ప్రోత్సహించారు

# జిల్లా శ్రీ వినీత్ గారిని కలిసిన నాయకులు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి



ఈరోజు రాష్ట్ర నాయకులు శ్రీ నాగురావు నామాజి గారు,శ్రీ రతంగ పాండు రెడ్డి గారు నారాయణపేటకు కొత్తగా వచ్చిన గారిని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈసందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై గారితో చర్చించారు. వారితో పాటు జిల్లా మాజీ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ గారు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ పాల్గొన్నారు.

# పుల్గర్ చర్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించండి.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామ పరిధిలోని1,2 సర్వే నెంబర్లు ఇతర వివిధ సర్వే నెంబర్లలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను రక్షించాలని గ్రామంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని వీపనగండ్ల తాసిల్దార్ వరలక్ష్మి కి పుల్గర్ చర్ల గ్రామంలోని ప్రజలు వినతి పత్రం అందజేశారు.గ్రామంలోని కొన్ని వర్గాలకు చెందినటువంటి వారు మాత్రమే ప్రభుత్వ భూములను తమ వారసత్వ హక్కుగా భావిస్తూ అనుభవిస్తున్నారు. అల్ప సంఖ్యాక వర్గాల వారు ఎక్కడో ఒకచోట కొద్దిగా ప్రభుత్వ భూమిని అనుభవిస్తుంటే రాజకీయ పలుకుబడితో ప్రభుత్వ అధికారులను తమ ఆధీనంలోకి తెచ్చుకుని అల్ప సంఖ్యాక వర్గాల వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ భయపెట్టడం జరుగుతుందని వారు అన్నారు ఈ విషయంలో తగు చర్యలు తీసుకొని వారి నుండి అల్పసంఖ్యాక వర్గాల వారిని రక్షించాలని అలాగే మిగతా కులాల వారు అనుభవిస్తున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజలందరికీ సమాన హక్కుగా కల్పించాలని



గ్రామంలోని ఉన్న ప్రజలు అన్నారు ఈ కార్యక్రమంలో జగదీష్ తిరుపతయ్య నాగరాజు కేశవులు బందారి సహదేవ్ వద్దేమోని నరేష్ లక్ష్మి బాపనపల్లి నాగరాజ్ శశికాపూర్ తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి







శాంతి భద్రతల కోసం పోలీసులు అహర్నిశలు కృషి

విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు

పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది

ఘనంగా పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం

సంస్మరణ దినోత్సవంలో జిల్లా ఎస్పీ, కలెక్టర్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 21( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసుల త్యాగాలను వేలకట్టలేమని కలెక్టర్ బజార్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళి అర్పిస్తూ పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, పోలీస్ పెరేడ్ గ్రౌండ్లోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ శాంతి భద్రతలు స్థిరంగా ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ఫలాలు సమర్ధవంతంగా చేరుతాయని అన్నారు. అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల భద్రత కోసం పనిచేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలు అమూల్యమని పేర్కొన్నారు. విపత్తులు, పండుగలు, ఎన్నికలు వంటి అన్ని సందర్భాలలో పోలీసులు ముందుండి సేవలు అందిస్తున్నారని, ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరాలను సమర్థవంతంగా ఛేదిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 191 మంది పోలీసులు ప్రాణ త్యాగం చేశారని కలెక్టర్ తెలిపారు. పోలీసుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం ప్రతి సంవత్సరం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు పోలీసు శాఖ ని అభినందించారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయమని, ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ పోలీసులు ముందంజలో ఉంటారని తెలిపారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశ అభివృద్ధికి శాంతి, స్థిరత్వం, సామాజిక సమైక్యత అవసరమని, పోలీసు వ్యవస్థ వాటిని కాపాడేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తోందని అన్నారు.అమరవీరుల త్యాగాలు అమూల్యమని, వారి స్ఫూర్తితో ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు, కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరూ సిఐలు, ఎస్సైలు, పోలీసులు, వారి కుటుంబాలు అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు

## జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శిని కలిసిన మక్తల్ జనసేన ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** మంగళవారం హైదరాబాదులో రెండు తెలుగు రాష్ట్రాల నూతన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ప్రముఖ సినీ నిర్మాత శ్రీ రామ్ తాళ్లూరిని మఖ్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో రామ్ తాళ్లూరి అన్నగారిని మర్యాదపూర్వకంగా కలిసి అన్నగారి కష్టానికి ఈ పదవి వచ్చినందుకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలని ప్రజలకు సేవ చేయాలని జనసేన పార్టీని బలంగా తీసుకెళ్లాలని మరింత బలోపేతంగా తీసుకెళ్లాలని మా మక్తల్ నియోజవర్గం కూడా పార్టీ బలోపేతానికి మా వంతుగా కృషి చేస్తామని తెలపడం జరిగింది. మక్తల్ ప్రాంతం గురించి మరియు ఎంతో మహిమగల మన మక్తల్ లిశ్రీ పడమటి ఆంజనేయ స్వామి చరిత్ర గురించి కురువపురం దత్తపీఠం గురించి వివరించడం జరిగింది. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ సురేష్ రెడ్డిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తల్ జనసేన పార్టీ నాయకులు రామన్ గౌడ్,గౌడి బాల్రెడ్డి, శివ ప్రసాద్, హనుమంతు, భీమేష్, పరశురాం, భీమేష్,ఆంజనేయులు, శ్రీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

:జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఇబ్బంది కాకుండా త్రాగు నీటి సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్ ఎస్.ఈ తో సమావేశం నిర్వహించి మహబూబ్ నగర్ లో త్రాగు నీటి సరఫరా పై సమీక్షించారు. త్రాగు నీరు సరఫరా పైపు లైన్ లు పగిలి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం, విద్యుత్ సరఫరా లో సమస్య త్రాగు నీటి సరఫరా లో అంతరాయం తదితర విషయాలపై కలెక్టర్ చర్చించారు. ప్రజలకు త్రాగు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ సరఫరాలో సమస్యలు లేకుండా ఎస్.పి.డి.సి.ఎల్ ఎస్. ఈ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ డి.ఈ, ఏ.ఈ లు ప్రతి రోజు త్రాగు నీటి సరఫరా పై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో మిషన్ భగీరథ ఎస్.ఈ.జగన్మోహన్, ఈ.ఈ.(గ్రిడ్)శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్.పి.డి.సి.ఎల్ ఎస్.ఈ.రమేష్, మున్సిపల్ డి.ఈ.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సలహా.



డబ్ల్యూ జె ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు.
రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ. జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య.



**కొల్లాపూర్ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రం ప్రెస్ క్లబ్ భవనం లో విలేకరుల సమక్షంలో టి డబ్ల్యూ జె ఎఫ్ ఫెడిడేషన్ సంఘాల కమిటీ నియ నిబంధనాలు జనరల్ బాడీ సమావేశాలు మరియు జిల్లా మహాసభల తీర్మానం కార్యక్రమం. మరియు తాలూకా కమిటీ సమక్షంలో సభ్యత్వాల నమోదు, సభ్యులకు సభ్యతల రసీదులు రిలీజ్ చేశారు. టి. డబ్ల్యూ. జె.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ.మూడు నెలల కిందట,అందరి సపోర్టుతో సహాయ సహకారతో మీ అందరి నిబద్ధతతో ఒక నెల రోజులపాటు కొల్లాపూర్ లో ఆర్డీవో కార్యాలయం ముందు ఇళ్ల స్థలాల కోసం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేసాము. మన ధర్నా కొల్లాపూర్ గడ్డపై చరిత్రగా నిలిచిపోయిన ఘనత టీ డబ్ల్యూజెఎఫ్ సంఘానికి దక్కిందని మాట్లాడారు.అదేవిధంగా, టి డబ్ల్యూ జె ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు. చక్కెర పకీర రామచంద్రయ్య మాట్లాడుతూ. నియోజకవర్గం లో జర్నలిస్టుల సహకారంతో రిలే నిరాహార దీక్షలు చేసినసందర్భంగా. మీరందరూఎంతో చిత్తశుద్ధితో సహకరించడం సమ చూచికమైనది మరియు మన సంఘానికి రాష్ట్రంలోనే మంచి గుర్తింపు తీసుకువచ్చిన జర్నలిస్టులను ఎప్పటికీ టీ డబ్ల్యూ జె ఎఫ్ సంఘం మర్చిపోలేనటువంటి విషయం. మనం చేసిన ధర్నా రాష్ట్రంలో. జిల్లాల్లో మంత్రులను.ఎమ్మెల్యేలను. ఎంపీలను.నిలదీసినటువంటిఘనత కేవలం టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం ఫెడరేషన్కు మాత్రమే దక్కింది.ఈ మధ్యకాలంలో మన ఫెడరేషన్ నుంచి భూపాలపల్లిలో రంగారెడ్డి జిల్లాలో టీ డబ్ల్యూ జె ఎఫ్ పెరిడేషన్ మీటింగ్లు పెడితే. అక్కడికి అధికార రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు వచ్చి వారు ఒకటే మాట అన్నారు,వారు అనకూడదు అయినా వారి మనసు ఆగలేక చెప్పారు, ఫెడరేషన్ దయాస్ మీద ఉన్న జర్నలిస్టు వాళ్ళందరూ మాట్లాడుతూ.ఇక్కడ జర్నలిస్టులు అందరూ సమానత్వమే ఏం జర్నలిస్ట్ అయినా ఇక్కడ జర్నలిస్టుగానే ఉన్నారు మీ అందరూ ఈరకంగా చర్చించుకోవడం అనేది నాకు చాలా సంతోష అని మంత్రి శ్రీధర్ బాబు అనుకున్నారు. మీ సంఘానికి ఏ సమస్య వచ్చినా ప్రత్యేకంగా మీ సంఘం నుంచి ఎవరైనా ఐదు మంది వచ్చి మీఉన్న సమస్యల పైన ప్రభుత్వానికి అవకాశం కల్పిస్తా ఇండ్ల స్థలాలు అక్రిడేషన్ కార్డులు బస్సు పాసులు హెల్త్ కార్డులు రైల్వే పాసులు ఇతర డిమాండ్లతో కూడిన సమస్యల పైన మీ జిల్లా కమిటీల ద్వారా నిర్ణయాలు చేసుకొని. మీ సంఘ లెటర్ మా ప్రభుత్వానికి ఇవ్వండి.అన్ని జిల్లాల్లో జర్నలిస్టులకు ఇండ్లు శాంక్షన్ చేయించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఫెడరేషన్ సంఘ నుంచి ఐదు మంది అవకాశం ఇస్తామని అన్నారు. నేను మీ సమస్యల పైన ,చర్చించిన తర్వాత డైరెక్టా మిమ్మల్ని సీఎం దగ్గర తీసుకుపోయి మీ సూచనలు సలహాలను కచ్చితంగా మంత్రికి వివరించే విధంగా మీకు సపోర్ట్ చేస్తాం. ఇప్పుడు నూతనంగా వచ్చే అక్రిడేషన్ పాలసీలో మీ సలహాలు సూచనలను పొందుపరుస్తామని మీ సమక్షంలో సీఎంకు వివరిస్తాను అని మాట ఇచ్చారు,మనం కొల్లాపూర్ ప్రాంతం నుండి జర్నలిస్టులు చేసిన 30 రోజులు ఉద్యమం సంఘటిత పూరితమైన చర్చలను తీసుకొస్తుంది, సుప్రీంకోర్టు తీర్పు ఎప్పుడైతే జర్నలిస్టులో తీర్పును కొట్టేసిందో.ఆ తీర్పును ఏం చేద్దామని అడిగారు.కానీ సమాజంలో జర్నలిస్టులో కలెక్టర్లు ఎస్పీలు ఎమ్మెల్యే ఎంపీ హైకోర్టు జస్టిస్ కూడా ఉన్నారు మేమంతా మీతో సమానం కాదు కదా, మమ్మల్ని ఎందుకు మీతో పెట్టి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు అని మనం పెరడిసన్ అడిగినం జరిగింది.ఆస్తిలో మాతో సమానంగా పోల్చలేదు. మీరు మాతో పాటు సమానంగా ఉండాలని పోల్చి ఆరోజు జీవో పెట్టావు. కానీ వాస్తవంగా ఈరోజు అది అమలు రావడం లేదు. కాబట్టి మిమ్మల్ని ఖచ్చితంగా ఈ జీవో కు అనుబంధం సంబంధం లేకుండా ఒక ప్రత్యేకమైన పాలసీ రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వం ఏ రకమైన పాలసీ ఇస్తుందో అలాంటి పాలసీని జర్నలిస్టుల కోసం ఇవ్వాలని కోరుతూ మేము కూడా ఇప్పుడు రిటైర్డ్ జడ్జిల దగ్గరకు సలహా తీసుకుంటాము, అది ఫైనల్ అయినప్పటికీ కూడా మిమ్మల్ని ఆశీర్వదిస్తూ మీరు మన అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకొని ఒక ప్రత్యేకమైన పాలసీ రాష్ట్రము నుంచి జర్నలిస్టులందరికి మార్గదర్శకాలు చూపియాలని మాట్లాడారు,మంత్రి శ్రీధర్ బాబు మనకు జర్నలిస్టు సమస్యల పైన ఉన్న అభిప్రాయాలకు ఆయన కూడా మన సమస్యల పైన దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని చెబుతున్నారు.ఘనత కేవలం ఫెడరేషన్ ఒక్కటి మాత్రమే సాధించింది.ఎందుకు అంటే ఒక ఫెడరేషన్ బ్యానర్ తో కొల్లాపూర్ లో 30 రోజులు మనం దీక్షలు చేసినం కాబట్టే మనం చేసిన దీక్షలకు పోలీస్ డిపార్ట్మెంటు నుంచి చాలా మంచి స్పందన వచ్చింది, ధర్నా లకు పోలీస్ వాళ్ళు ఎక్కడ కూడా మనకు బాగా సహకరించింది. ఇక్కడ ఉన్నటువంటి ఒక్క ప్రభుత్వం అంటే ప్రస్తుతం ఉన్న రాజ్యాధికారం ఉన్నటువంటి పార్టీ తప్పిస్తే అందరూ మన ఉద్యమానికి మద్దతు తెలిపారు. పోలీస్ వాళ్లు కూడా పాపం ఎవ్వరు మనల్ని ఏ రోజు కూడా ఎవరు ప్రశ్నించలేదు. మన సంఘానికి చాలా మంది పార్టీలు ప్రజా సంఘాల నాయకులు రకరకాల ఉద్యమకారులు బీసీ సంఘాలు ఎస్సీ సంఘాలు ప్రతి ఒక్కరు మన ఉద్యమానికి సహకరించారు. వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు. ధర్నా కార్యక్రమాలు చేస్తున్న సందర్భంలో ఆర్థికంగా ఒక పూట భోజనాలు కూడా పెట్టింద్రు వారికి కూడా మనం ప్రత్యేకంగా ధన్యవాదాలు. అదేవిధంగా చాలా నిబద్ధ కృతజ్ఞతలు ఫెరిడేషన్ తెలియజేస్తున్నాను. కొల్లాపూర్ తాలూకా కమిటీ ద్వారానే జర్నలిస్టుల డిమాండ్లను సాధ్యమయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి. జిల్లా మహాసభలలో మార్పులు జరిగే అవకాశం ఉంది కాబట్టి కొల్లాపూర్ కమిటీ తాలూకా నుండి కచ్చితంగా పాతికమందిని తప్పకుండా మహాసభలకు తీసుకురావడానికి సహకరించి. సంగం ఫెరడే రేషన్ నుంచి దాదాపు 15 మంది వచ్చి జిల్లా కమిటీ మహాసభలను విజయవంతం చేయాలి. కార్యక్రమంలో. కొల్లాపూర్ తాలూకా. టి డబ్ల్యూ జె ఎఫ్ ఫెరిడేషన్ కమిటీ.

## నాలుగు లక్షల ఎల్ ఓ సి అందజేత



**మహబూబ్ నగర్ అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ నియోజకవర్గం హన్వాడ మండలం మాదారం గ్రామానికి చెందిన ఆశిరెడ్డిపల్లి ప్రతాప్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆశిరెడ్డిపల్లి ప్రతాప్ రెడ్డి కి మెరుగైన వైద్యం అందించేందుకు 4 లక్షల రూపాయల విలువైన ఎల్ ఓ సి లెటర్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## జడ్చర్లలో ప్రజా ఆస్తి ధ్వంసం వాటర్ ట్యాంక్ కూల్చివేతపై స్థానికుల ఆగ్రహం...



**జడ్చర్ల, అక్టోబర్ 21, ప్రజా జ్యోతి** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 25/1లో ప్రజా ఉపయోగార్థం నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను కొందరు వ్యక్తులు కావాలనే ధ్వంసం చేయడంపై స్థానిక ప్రజలు తీవ్రంగా ప్రజా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి తాగునీరు సరఫరా చేసే ఉద్దేశ్యంతో మున్సిపాలిటీ నిధులతో నిర్మించిన ఈ ట్యాంక్‌ను కులగోట్టబడిన వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా కూల్చివేశారని స్థానికుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై బిజెపి నేత ఎం.బి. బాలకృష్ణ తీవ్రంగా స్పందించారు. ప్రజా సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను విధ్వంసం చేయడం నేరమని పేర్కొంటూ, జిల్లా అదనపు కలెక్టర్‌కి ఫిర్యాదు సమర్పించారు. ప్రజల ప్రాథమిక అవసరాలకు ఉపయోగపడే వసతులను ధ్వంసం చేసే వారిని క్షమించరాదని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ, “జడ్చర్ల పట్టణ ప్రజల కోసం మున్సిపాలిటీ ఎంతో కష్టపడి నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గం. ఇది ప్రజా ప్రయోజనాలపై దాడి చేసినట్టే. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి” అని అన్నారు. స్థానికులు కూడా ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా మున్సిపాలిటీ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజా సొత్తును రక్షించేందుకు పోలీసు విభాగం తక్షణమే దర్యాప్తు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజనార్థం నిర్మించిన ప్రభుత్వ వసతులపై దాడులు కొనసాగుతుండటంపై స్థానిక పౌర సంఘాలు, రాజకీయ పార్టీలు కూడా స్పందిస్తూ ప్రభుత్వం దీన్ని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాయి.

# కోహినూరు వజ్రం లాంటి ఎస్పీ పరదేశి నాయుడు.

మీకు వందనాలు,మీ మరణం.జీర్ణించుకోలేకపోతున్నాం!రి
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవశీ.





**కొల్లాపూర్ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి.** నల్లమల్ల గడ్డపై ఎస్పీ పరదేశి నాయుడు మరణం చరిత్రలో చిరస్మరణయం, బంగారం లాంటి యంగు ఎస్పీ. పరదేశి నాయుడు ఆయన మరణం.కొల్లాపూర్ పట్టణ ప్రాంతానికి తీరని లోటు, ఆయనతో పాటు 11 మంది వీర మరణం పొందినవారు కొల్లాపూర్ గడ్డకు నుదుట బొట్టుల మారిన అమరవీరులు, ఎస్పీ పరదేశి నాయుడు మరణం నల్లమల చరిత్రలో నిలిచిపోయిన అధ్యాయం.నేడే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 1993 సంవత్సరంలో ఉమ్మడి జిల్లా ఎస్పీగా పనిచేసిన పరదేశి నాయుడు. ఆయనతో పాటు 11 మంది పోలీసులు. ఇద్దరు ఎస్సైలు. అక్కడికక్కడే మరణించిన సంఘటన నల్లమల్ల ప్రాంత ప్రజలు జీవించుకోలేకపోతున్నారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా డ్యూటీని ప్రాణంగా పెట్టిన. అంతటి మహానుభావులు, ఆయన విగ్రహాన్ని పెట్టాలని స్థానిక ప్రజలు కోరడమైనది. కొల్లాపూర్ ఎకోపార్క్ వద్ద స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ తాలూకా యువ నాయకులు. మొల చింతలపల్లి గ్రామ నాయకుడు బాలు స్థానిక ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన చిన్న వయసులో 23 సంవత్సరాల వయసులో మహబూబ్నగర్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పరదేశి నాయుడు, అప్పటి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన నియోజకవర్గాలలో పాటు మావోయిస్టుల కదలికల ఎక్కువగా ఉన్నాయి. ఆ సమయంలో మావోస్తుల పైన ఉక్కు పాదం మోపుతూ, ధైర్యంగా తన ధైర్య సాహసాలను లెక్కపెట్టకుండా కొల్లాపూర్ నియోజక వర్గం లోని సోమశిల గ్రామ సమీపంలో ఒక ఫారెస్ట్ అతిథి గృహాన్ని మావోయిస్టులు పేల్చిన ఘటనలో, ఆయన 1993 నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా అక్కడి ఉమ్మడి జిల్లాలో అప్పటి జిల్లా కలెక్టర్ ప్రీతి సుధన్ పనిచేశారు. అయినప్పటికీ జిల్లా కలెక్టర్ ప్రీతి సుధన్ ఆదేశాల మేరకు ఆమె పిలుపుమేరకు సాయంత్రం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకోవడానికి అప్పటి జిల్లా ఎస్పీ పరదేశి నాయుడు ఆ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లవలసినపటికి సిద్ధంగా ఉన్నప్పటికీ. కలెక్టర్ ప్రీతిసుధన్ ఆదేశాల మేరకు. కొల్లాపూర్ లో మావోయిస్టుల అటవీశాఖ అతిథి గృహం దగ్ధం చేసిన విషయాన్ని వివరించగా ఎస్పీ పరదేశి నాయుడు హుటాహుటిన నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి ,కోడేరు, కొల్లాపూర్, విప్పనగండ్ల, పానగల్, పోలీసులు స్థానిక ఎస్సైలు అలర్ట్ గా ఆయన రాకను గమనించి పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేశారు, అయినప్పటికీ నాగర్ కర్నూల్ జిల్లా నుంచి ఆయన కల్వకుర్తి, అచ్చంపేట, ప్రాంతాల్లోకి వెళ్ళవలసిన జిల్లా ఎస్పీ తక్షణమే తన పర్యటన రద్దు చేసుకొని కొల్లాపూర్ లోని సోమశిల అటవీశాఖ అతిథి గృహానికి చేరుకున్నారు, ఆయన పర్యటనలో అప్పటి ప్రైవేటు వాహనం సాంబయ్య బస్సు లో దాదాపు 20 మంది పోలీసులు కొల్లాపూర్ కు బయలుదేరారు. సాయంత్రం 5 గంటలకు సమయంలో చీకటి పెడుతున్నప్పటికీ ముందుగానే పసిగట్టిన మావోయిస్టు నక్సల్స్ అక్కడే ఎస్పీ వస్తున్నాడని నక్సలైట్ల ఇన్ఫార్మర్ వ్యవస్థలో ఆయన సోమశిల ఫారెస్ట్ గెస్ట్ హౌస్ దగ్గరికి చేరుకోగానే ఒక్కసారిగా భారీ శబ్దంతో కూడిన మందు పాత్ర పేలింది. అప్పటి జిల్లా ఎస్పీ పరదేశం నైట్ తో పాటు 11 మంది పోలీసులు బస్సులో ప్రయాణిస్తున్న సంఘటనలో అప్పటి వీపనగండ్ల ఎస్సై, మక్షూర్ పెబ్బేరు ఎస్ఐ భాస్కర్ రెడ్డి, కొల్లాపూర్ ఎస్సై శివ ప్రసాద్, అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు, ఆ దుర్ఘటనలో నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి ఎస్సైగా పనిచేసిన అప్పట్లో రమేష్ రెడ్డి తీవ్ర గాయాలకు గురయ్యారు, ప్రాణాలతో బయటపడ్డారు. పెద్దకొత్తపల్లి అప్పట్లో పని చేసిన ఎస్ఐ రమేష్ రెడ్డి ప్రస్తుతం ఆయన స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో ఐజీగా పనిచేస్తున్నారు. అప్పటి నక్సలైట్ల మందు పాత్రతో బలైన జిల్లా ఎస్పీ జిల్లా పోలీసులను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు మర్చిపోలేక పోతున్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని స్థానిక ప్రజలు అభిప్రాయాలు ఉన్నాయి.

# ప్రతి గ్రామము వద్ద ప్రజలకు భద్రత కోసం అండర్ పాస్ రోడ్డు సౌకర్యం.

బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమ భాస్కర్ గౌడ్.



**కొల్లాపూర్ అక్టోబర్ 21 ప్రజా జ్యోతి.** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జరుగుతున్న రోడ్డు పనులు జాతీయ రహదారి. ఎన్.హెచ్–167కె. జాతీయ రహదారి హైదరాబాద్ నంద్యాల వరకు రహదారి వెడల్పు రోడ్డు పనుల క్రమంలో, ప్రతి గ్రామం వద్ద ప్రజల భద్రత కోసం అండర్ పాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమా భాస్కర్ గౌడ్ కొనియాడారు. పైన వెహికల్ కింద గ్రామాలకు వెళ్లే రోడ్డు దారి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కల్వకుర్తి నుంచి ఆంధ్రప్రదేశ్ నంద్యాల జమ్మలమడుగు వరకు కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టిన జాతీయ రహదారి నిర్మాణం పనులు సందర్భంగా, రహదారి రెండు లైన్లోతో వెడల్పు భాగంలో ప్రతి గ్రామం వద్ద అండర్ పాస్ నిర్మించాలని స్థానిక ప్రజలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. జాతీయ రహదారికి మంజూరైన నిధులు. 169. 81 కోట్ల కేటాయించబడ్డాయి. కేంద్ర ప్రభుత్వము ప్రజలకు సౌకర్యం కల్పించే దిశగా ముందడుగు వేస్తూ రెండు లైన్ల రహదారి వస్తున్న క్రమంలో, ప్రతి గ్రామం వద్ద ప్రజలకు రోడ్డు దాటడం అత్యంత కష్టతరంగా ఉన్నది.విలేజ్ నుండి టౌన్ కు వెళ్లడానికి టౌన్ నుండి విలేజ్ కి రావడానికి రోడ్డు దాటే క్రమంలో వృద్ధులు పిల్లలు రైతులు పశుసంవర్ధక కార్యకరిపాల కోసం తిరిగే ప్రజలకు ప్రమాదంగా ఉంటుంది అని బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమ భాస్కర్ గౌడ్. కేంద్ర ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియపరచుకున్నారు. గ్రామాల దగ్గర అండర్ పాస్ లేదా పాదచారుల బ్రిడ్జి నిర్మాణం తప్పనిసరిగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన సర్కులర్ తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ అధికారులకు జారీ చేసి. ప్రతి గ్రామము వద్ద ప్రజలకు భద్రత రోడ్డునిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్థానిక ప్రజలు కోరారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వేలో భాగస్వాములు కావాలి

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్21:తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ విజన్ – 2047” అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ వరకు కొనసాగే విజన్–2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ – 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు అనే లింక్ ద్వారా పాల్గొనాలని సూచించారు.

## 23న జాబ్ మేళా

**మహబూబ్ నగర్ అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఈనెల 23న జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగమేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి మైత్రి ప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు ప్రైవేటు సంస్థల్లో 370 ఉద్యోగాల భర్తీ కోసం ఈ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగం చేసుకునేందుకు అవకాశం ఉన్న అభ్యర్థులు ఇంటర్ ఎస్ఎస్సి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన సర్టిఫికెట్లతో 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయసుగల యువకులు ఈ మేళాలో పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా ఆధార్ కార్డు బయోడేటా ఫామ్ తో హాజరు కావాలన్నారు. ఈనెల 23న జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పిల్లలమర్రి రోడ్డు కార్యాలయంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు పదివేల నుండి 20వేల వరకు నెలసరి వేతనం ఉంటుందని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం కార్యాలయం సిబ్బంది లేదా 9948568830, 8919380410 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# కోస్గిలో క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్21 :** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా ఈ నెల 24 న కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహణ కు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నారాయణ పేట జిల్లాలోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ సందర్శించి ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహణ పై కడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, వైద్య శాఖ అధికారులతో ఆమె సమీక్షించారు. ఈనెల 24 న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులు వస్తారని, శిబిరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీ ఏ పీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్ మెడ, అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్, సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. శిబిరానికి ఇద్దరు మహిళా వైద్యులు ఇద్దరు పురుష వైద్యులు (రేడియాలజిస్ట్‌తో సహా) నర్సులు, టెక్నీషియన్లు మరియు హౌస్ కీపింగ్ సిబ్బందితో సహా 13 మంది సహాయక సిబ్బందితో వస్తారన్నారు.క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని, ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రాష్ట్ర హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ శాఖ తో సమన్వయంతో ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ క్రష్ గదిని కలెక్టర్ పరిశీలించారు. వర్కింగ్ ఉమెన్స్ పిల్లల కోసం మోడల్ క్రష్ గదిని ఎంతో సుందరంగా ముస్తాబు చేశారు. అనంతరం కలెక్టర్ కోస్గి పట్టణంలో నిర్మిస్తున్న అందరిగ్రౌండ్ డ్రైనేజి పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డా. మల్లికార్జున్, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న రాకు ఫుడ్ స్కూల్ యాజమాన్యం తీరు నశించాలి



టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ అయిత.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18వ తేదీన చేపట్టిన రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా,వనపర్తి పట్టణంలో పాఠశాలలను బంధు చేయడానికి వెళ్ళిన బీసీ నాయకుల మీద కేసులు పెట్టినటువంటి రాక్ వుడ్ స్కూల్ యాజమాన్యం తీరును టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు, విజయ్ అయిత తీవ్రంగా ఖండించారు అదేవిధంగా ఆ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని బందుకు మద్దతు ఇవ్వకుండా స్కూల్లో రూములో వేసి యాజమాన్యం బంధించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు.రాకుడ్ స్కూల్ యాజమాన్యం బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, బీసీ బిల్లుకు మద్దతు తీస్తుంటే,ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, ఆందోళనలో పాల్గొనకుండా తమ చేతుల్లో యాజమాన్యం భయభ్రాంతులకు గురి చేస్తున్న దని వాపోయారు. పాఠశాల ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తున్న అనిత బందుకు మద్దతు ఇవ్వమని అడగడానికి వెళ్లిన ఎస్సీ మరియు బీసీ నాయకులను కులం పేరుతో దూషించిందని పేర్కొన్నారు. కులం పేరుతో దూషించిన రాక్ వుడ్ స్కూల్ ప్రిన్సిపల్ పై వెంటనే కేసు నమోదు చేయాలని ,పోలీసు వారిని డిమాండ్ చేశారు. అదే విధంగా నాయకులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుల పట్ల అనుచివేత ధోరణి ప్రదర్శించడానికి తీవ్రంగా ఆక్షేపించారు, బీసీ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఎవరు నిలబడ్డా ప్రజలే తగిన బుద్ధి చెబుతారనితెలియజేశారు.మంగళవారం సాయంకాలం నాలుగు గంటలకి వనపర్తి పట్టణ కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో రాక్ వుడ్ స్కూల్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా నాయకులు జి మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆది,ముదిరాజ్ సంఘం నాయకులు శివ వాల్మీకి సంఘం నేత కురుమయ్య కెవి పిఎస్ నాయకులు నాగరాజు బీసీ సంఘాల నేతలు రవి వై నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 21:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో పదవ బెటాలియంలో అమరవీరుల సంస్కరణ దినోత్సవంలో కమాండెంట్ ఎం. జయరాజ్ పాల్గొని పోలీసు అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. కమాండెంట్ మాట్లాడుతూ..1959వ సంవత్సరంలో భారత్ మరియు చైనా సరిహద్దుల్లో దేశ భద్రత కొరకు ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా అక్టోబర్ 21వ తేదీన మనము పోలీసు సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాము. పోలీసుల అమరత్వం నుండి స్ఫూర్తిని ప్రేరణను ప్రోత్సాహాన్ని పొందుతున్నాం.పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని నిర్మించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న స్మృతి పరేడ్ నిర్వహిస్తూ వారికి వినమ్రంగా నివాళులు అర్పిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులలో,వీరు రాత్రనక పగలనక నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కష్టపడుతుంటారు కొన్ని సందర్భాలలో వారి ప్రాణం సైతం పణంగా పెట్టి ప్రజల రక్షణకు మరియు దేశ రక్షణకు పాటు పడుతుంటారు. దేశవ్యాప్తంగా తీవ్రవాదం సంఘ విద్రోహ శక్తులు తదితర అసాంఘిక శక్తులు పెట్రేగి పోయి హింసకు పాల్పడుతుంటే ఆ శక్తులను ఎదుర్కొంటూ పోలీసు సోదరులు వీర హృదయపూర్వక జోహార్లు తెలుపుతున్నాను మరియు వారికి ఈ సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను అభివృద్ధి అందరూ కోరుకుంటారు. అయితే శాంతి భద్రత లేకుంటే అభివృద్ధి జరగదు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైతే ప్రాణ త్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని అమరులైన మన పోలీసులు గుర్తు చేస్తున్నారు. అమరులైన వారి త్యాగాలు మనకు స్ఫూర్తిని కలుగజేస్తున్నాయి మన కర్తవ్యాన్ని మనకు గుర్తు చేస్తున్నాయి. తీవ్రవాద హింసలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు, ఆర్ఎస్ఐలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలోని 67 వైన్స్ షాపులకు 1,427 దరఖాస్తులుజి



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 21** ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో మొత్తం 67 వైన్స్ శాపులకు నేటి వరకు మొత్తం1,427 దరఖాస్తులు వచ్చాయని,మంగళవారం రోజు 3 దరఖాస్తులు రాగా,దరఖాస్తులకు ఈనెల 23 చివరి తేది అని జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి ప్రకటనలో తెలిపారు.

# కళలను కాపాడుకోవాలి

**పోలీసు అమరవీరులను స్మరించడం అభినందనీయం**

**సీఐ అశోక్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ : 21అక్టోబర్ ప్రజా జ్యోతి** అంతరించిపోతున్న కళలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని,పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కళాకారులను స్మరిస్తూ పద్యాలు గేయాలు రచనలు చేయడం అభినందనీయమని నాగర్ కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి అన్నారు.పోలీసు అమరవీరుల వారోత్సవ సందర్భంగా ఆదివారం కేసరి కళావేదిక నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పద్య పఠన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి అధిక సంఖ్య కళాకారులు పాల్గొన్నారు.ఈ కార్యకానికి ముఖ్య అతిథులుగా సిఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ గోవర్ధన్ హాజరై విజేతలైన కళాకారులకు బహుమతులు,మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మన సాంప్రదాయ కళలు అంతరించిపోతున్న సమయంలో ఇంతమంది కళాకారులు రావడం చాలా సంతోశ కరమని అన్నారు. కళల ద్వారా సమాజానికి ఉపయోగపడే నాటకాలు వేయాలని ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిసలై అమూల్యమై జీవితాన్ని పాడుచేసుకుంటున్నారని కవులు కళాకారులు అవగాహన సదస్సులు, నాటకాల ద్వార అవగాహనా కల్పించాలన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన కేసరి కళా వేదిక సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేసరి కళా వేదిక ఉపాధ్యక్షులు సింగం విజయ్ గౌడు,క్రాంతి కుమార్, గుడిపల్లి నరసింహారెడ్డి, కళాకారులు రాములు, ప్రోగ్రాం ఆర్గనైజర్ వ్యాస కళాక్షేత్రం ఫౌండర్ వేద వ్యాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలిజి

**-డి ఈ ఓ రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 21 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం,ఖాన్ అకాడమీ వెబ్సైట్ ద్వారా అందిస్తున్న గణిత, భౌతిక, శాస్త్రాల డిజిటల్ పాఠ్యాంశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణితం, జీవశాస్త్రం,భౌతిక శాస్త్రం ఆన్లైన్ పాఠ్యాంశాలను పక్కాగా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణ పరిధిలోని నాగనూల్ కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారిని, కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి తో కలిసి డిఇఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేజీబీవీలో తరగతి గదులను, విద్యార్థినిలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును, రోజు అందిస్తున్న భోజనం సదుపాయాలను, సామాగ్రిని పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు పరుస్తున్న మెనూప్రకారం శుభ్రమైన, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆయన ఆదేశించారు. కేజీబీవీలో విద్యార్థినిలకు మెరుగైన విద్యా బోధన అందించే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఖాన్? అకాడమీ వెబ్?సైట్?లో మ్యాథ్స్?, జీవశాస్త్రం, భౌతిక శాస్త్రాల పాఠ్యాంశాల వీడియోలు, డిజిటల్? వర్క్?షీట్లు బోధన పద్ధతులను డీఈవో విద్యార్థినీలతో కలిసి విని, కేజీబీవీల విద్యార్థినిల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను మెరుగుపరచడానికి, ప్రభుత్వం, ఖాన్ అకాడమీఆధ్వర్యంలో ఆధునిక టెక్నాలజీతో అందిస్తున్న సద్వినియోగం చేసుకోవాలని, రానున్న ఉన్నత తరగతులలో టెక్నాలజీ అంది పుచ్చుకొని ఉన్నత స్థాయిలోకి రాణించాలని సూచించారు. రానున్న ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులు ఇప్పటినుండే ప్రణాళికబద్ధంగా చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా కృషి చేయాలని సూచించారు.

## మల్లోజలకు వార్నింగ్

**న్యూఢిల్లీ :** ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలకు మావోయిస్టు పార్టీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వారిని క్షమించేది లేదని, కఠినంగా శిక్షించి తీరుతామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 24న దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తూ మరో ప్రకటన విడుదల చేసింది.ఈ మేరకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట ఓ లేఖ విడుదలైంది. పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేణుగోపాల్, ఆశన్నలు తీవ్రమైన నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని ఆ లేఖలో ఆరోపించారు. “విప్లవోద్యమానికి ద్రోహం చేసిన మల్లోజుల, ఆశన్నలకు అమరుల సాక్షిగా శిక్ష తప్పదని శపథం చేస్తున్నాం. వారి చర్యలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది” అని లేఖలో పేర్కొన్నారు. ఈ కుట్ర ‘ఆపరేషన్ కగార్’తో మొదలైందని వారు ఆరోపిం చారు.

## వారంలోగా ఆ పని పూర్తిచేయండి..

## అధికారులకు కర్ణాటక సీఎం ఆదేశాలు

బెంగళూరులో రోడ్ల దుస్థితి గురించి, ట్రాఫిక్ సమస్యల గురించి కొంతకాలంగా కర్ణాటక సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు ఈ సమస్యలను లేవనెత్తారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల లోగా బెంగళూరు రోడ్లపై ఉన్న అన్ని గుంతలను పూడ్చేయాలని సీఎం ఆదేశించారు. నగరంలోని ఐదు కార్పొరేషన్ల పరిధిలోని గుంతల మరమ్మతులకు అక్టోబర్ 31 వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో వైట్ టాపింగ్ సహా రోడ్ల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రారం భించిన అనంతరం సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు.

## 22 నుంచి కురుమూర్తి బ్రహ్మోత్సవాలు

**కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన అధికారులు**

**- నెల రోజులపాటు భక్తుల కోర్కెలు తీర్చనున్న కురుమూర్తి రాయుడు**




**మహబూబ్ నగర్ అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ కురుమూర్తి రాయుడు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలకు జిల్లా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఆలయ చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఈవో మదనేశ్వర్ రెడ్డి, అన్ని శాఖల అధికారుల తో సమన్వయం ఏర్పాటు చేసుకొని ఉత్సవాల నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో కురుమూర్తి రాయుడు బ్రహ్మోత్సవాలు జరగడం ఆనవాయితీ. 22 నుంచి నవంబర్ ఏడవ తేదీ వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయి కురుమూర్తి స్వామి దేవాలయం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈనెల 22న కళ్యాణోత్సవంతో ఉత్సవాలు మొదలవుతాయి. 26న అలంకరణ 28న ఉద్దాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ఈవో తెలిపారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలి రానున్నారు. దేవాలయాన్ని సందర్శించేందుకు వచ్చే భక్తులు హైదరాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, కొల్లాపూర్, అచ్చంపేట, గద్వాల, నారాయణపేట, దేవరకద్ర, మరికల్, మక్తల్ మొదలగు పట్టణాల నుంచి రవాణ సౌకర్యాలు ఉన్నాయి. భక్తుల సౌకర్యార్థం మంచినీటి వసతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## జపాన్ లో పనిచేసేందుకు ప్రత్యేక శిక్షణ

**- జిల్లా ఉపాధి అధికారి మైత్రి ప్రియ**

**మహబూబ్ నగర్ అక్టోబర్ 21 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జపాన్ దేశంలో ఉపాధి పొందేందుకు జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణను ఇవ్వనున్నట్లు జిల్లా ఉపాధి శాఖ అధికారి మైత్రి ప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపని లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ కింద రిజిస్టర్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ, జపాన్ ప్రభుత్వం యొక్క నిర్దిష్ట నైపుణ్యం కలిగిన కార్మికులు ( ఎస్ఎస్ డబ్ల్యు) పథకం కింద జపాన్ లో పనిచేయడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. జపాన్ ప్రభుత్వ పథకం.సి ఓ ఎం సి ఓ ఎం మహబూబ్ నగర్ లో 23 అక్టోబర్ 2025న గవర్నమెంట్ గర్ల్స్ ఐటిఐ కాలేజీ మహబూబ్ నగర్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్రోల్ మెంట్ నిర్వహిస్తుంది. 22-35 సంవస్సరాల వయస్సు గల నమోదిత కళాశాల/సంస్థల నుండి ఈఎన్ఎం డిప్లొమా చేసినవారు ఈ నమోదు మరియు అవగాహన కార్యక్రమానికి హాజరు కావచ్చు. ఎలాంటి ముందస్తు అనుభవం లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చును. జపనీసు భాష పై శిక్షణ , జపాన్ లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తి పరమైన శిక్షణ హైదరబాద్ లో అందించ బడుతుంది. విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థులు సంవత్సరానికి 14-16 లక్షల వరకు ఇతర అలవెన్సు లతో పాటు సంపాదించ వచ్చు. పరిమిత సీట్ల అందుబాటులో ఉన్నాయి ఆసక్తి గల నర్సింగ్ చేసిన వారు సంప్రదించాలి లేదా టి వో యం సి ఓ ఎంయాప్ లో నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు ఎలా దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 9440049520 సంప్రదించాలని తెలిపారు.